ధాన్యానికి బ్యాంక్ పూచీకత్తు ఇవ్వాలి

మిల్లర్లతో సమావేశంలో కలెక్టర్ అశిష్ సాంగ్వాన్



నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరం వరి ధాన్యాన్ని తీసుకునే ప్రతి మిల్లర్ వ్యక్తిగత బ్యాంక్ పూచీకత్తు తప్పనిసరిగా సమర్పించవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అలాగే మిల్లర్లు ధాన్యాన్ని తొందరగా మిల్లులో దించుకోవాలని ఆయన సూచించారు. మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా మేనేజర్ రాజేందర్, డి.సి.ఎస్.ఓ.నరసింహారావు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

'జూడో' అబ్జర్వర్‌కు సన్మానం

నవతెలంగాణ-భీంగల్ రూరల్



రాష్ట్ర అబ్జర్వర్‌గా వెళ్లిన గడల అనితకు సన్మానం

వరంగల్‌లో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో 2వ సారి స్టేట్ అబ్జర్వర్‌గా విధులు నిర్వర్తించిన మండలంలోని జాగిర్యాల గ్రామానికి చెందిన గడల అనిత (పీడీ)ని బుధవారం అక్కడ సన్మానించారు. జూడో విభాగంలో స్టేట్ అబ్జర్వర్‌గా విధులను నిర్వర్తించిన మొట్టమొదటి మహిళ అని గ్రామస్తులు కొనియాడారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా నిజామాబాద్ జిల్లాకు మెడల్స్ రావడంలో కూడా తన పాత్ర చాలా కీలకమైనదని గ్రామస్తులు కొనియాడారు.



మాట్లాడుతున్న మూడ్ శోభన్

పత్తి మార్కెట్‌లో దోపిడీ అరికట్టాలి

- కనీస మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలి
- బోనస్ ఇవ్వాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-కామారెడ్డి

పత్తి మార్కెట్‌లలో దోపిడిని అరికట్టి, కనీస మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా క్వింటాలుకు రూ.475 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు రాజారాం సావిత్రి అధ్యక్షతన కామారెడ్డి పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మార్కెట్లలో పత్తి ధర క్వింటాలుకు రూ.6000-7000 లకు తగ్గించి మధ్య దళారులు విపరీతంగా లాభాలు సంపాదిస్తున్నారన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని, కనీస మద్దతు ధర 7,521 ఉన్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ ధరలను బట్టి అమ్మకాలు జరగాలి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర కొనసాగుతుందన్నారు. తెలంగాణలో వ్యాపారులు మిలాఖత్ అయి పత్తి ధరను రూ.6000- 7000 లకు తగ్గించారని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పేరు చెప్పి రైతులను మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఇప్పటికే పంట దిగుబడి తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కు బోనస్ కలిపి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. సీసీఐ కొనుగోలు చేస్తే అంతర్జాతీయ మార్కెట్ ధరలు వస్తాయని దాంతో రైతులకు ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఇలాంటి స్థితిలో వాళ్లకు ధరలు తగ్గిస్తే అప్పులపాలై ఆత్మహత్యలు మరింత పెరుగుతాయన్నారు. ఇందులో పత్తి, కౌలు రైతులే ఎక్కువ. ఇలాంటి స్థితిలో పత్తి రైతులకు మద్దతు ధర అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే రైతాంగాన్ని కదిలించి ఆందోళన, పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ధరవత్ మోతీరామ్ నాయక్, నాయకులు ఎరుకల సుధాకర్, రఘుపతి మధు, భానోత్ భీంసింగ్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమకు ఇతోధిక తోడ్పాటు

- రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి
- ఎమ్మెల్యే, కలెక్టర్లతో కలిసి సారంగాపూర్ విజయ డెయిరీ సందర్శన
- స్వచ్ఛతకు మారుపేరు.. విజయ పాలనే వినియోగించాలని విజ్ఞప్తి



సమావేశలో మాట్లాడుతున్న చైర్మన్ అమిత్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పాడి రంగంపై ఆధారపడిన రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమకు ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. 50 కోట్ల నిధులను విడుదల చేశారని, వీటికి అదనంగా మరో రూ. 10 కోట్లను జతచేసి పాడి రైతుల పాత బకాయిలను చెల్లించనున్నట్టు తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి చైర్మన్ అమిత్ రెడ్డి బుధవారం సారంగాపూర్ లోని విజయ పాల డెయిరీ కేంద్రాన్ని సందర్శించారు. పాల సేకరణ, విక్రయాల తీరును అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాల శీతలీకరణ ప్రక్రియను పరిశీలించి, పాడి రైతులతో భేటీ అయ్యి వారి సమస్యలను ఆలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆశించిన స్థాయిలో పాల విక్రయం జరగని కారణంగా విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులకు బిల్లుల చెల్లింపులలో కొంత జాప్యం జరుగుతోందని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పాడి పరిశ్రమకు బాసటగా నిలిచి పాడి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగానే జైళ్ల, ఆలయాలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు తదితర వాటిలో విజయ డెయిరీ పాలనే వినియోగించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడంతో పాల విక్రయాలలో గణనీయంగా వృద్ధి ఏర్పడిందని అన్నారు. అయినప్పటికీ ఇంకనూ విజయ డెయిరీ పాల విక్రయాలు మరింతగా పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే సంస్థ నష్టాలను అధిగమించి పాడి రైతులకు లాభాలు పంచగలుగుతుందని తెలిపారు.

స్వచ్ఛతకు మారుపేరు విజయ డెయిరీ

ఏమాత్రం కల్తీకి ఆస్కారం లేకుండా స్వచ్ఛతకు మారుపేరు అయిన విజయ డెయిరీ పాలనే అన్ని వర్గాల ప్రజలు విరివిగా వినియోగించేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ దిశగా రైతు సంఘాల ప్రతినిధులు సైతం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి రోజు విజయ డెయిరీ యూనిట్ల ద్వారా 4.40 లక్షల లీటర్ల పాలను సేకరిస్తుండగా, 3.20 లక్షల లీటర్ల పాల మాత్రమే అమ్మకం అవుతున్నాయని తెలిపారు. మిగులు పాలను మిల్క్ పౌడర్‌గా, వెన్నగా మార్చేందుకు చిత్తూరు జిల్లాకు పంపించాల్సి వస్తుండడం వల్ల సంస్థపై ఆర్థిక భారం పడుతోందన్నారు. దీనికితోడు దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణాలో పాడి రైతులకు అత్యధిక ధర చెల్లిస్తున్నట్టు తెలిపారు. పొరుగునే ఉన్న మహారాష్ట్రలో లీటరు పాలకు అక్కడి ప్రభుత్వం కేవలం రూ. 23 మాత్రమే ధర చెల్లిస్తోందని, తెలంగాణలో పాడి రైతులకు దాదాపు రెట్టింపు స్థాయిలో రూ. 39 ధర అందిస్తున్నామని చైర్మన్ అమిత్ రెడ్డి వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ పాడి రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, వారికి లాభాలు అందించాలనే దిశగా సమాఖ్య కృషి చేస్తోందని, ప్రభుత్వ తోడ్పాటుతో త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమకు నష్టాలను నివారిస్తూ, లాభాల బాటలో పయనింపజేసేందుకు ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుందో రైతు సంఘాలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలో వినియోగం అవుతున్న పాలలో కేవలం పది శాతం మాత్రమే విజయ డెయిరీ పాలను వినియోగిస్తున్నారని అన్నారు. పాడి రైతులు తోడ్పాటును అందిస్తే ఈ సంస్థ నష్టాలను అధిగమించి, లాభాలు పంచగలుగుతుందని సూచించారు. ముల్కనూరులో రైతులు సమాఖ్యగా ఏర్పడి సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తితో జిల్లాలోని పాడి రైతులు కూడా కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా విజయ డెయిరీ పాలు స్వచ్ఛతకు మారుపేరు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని, తద్వారా విక్రయాలు గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. విజయ డెయిరీ సంస్థ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. కాగా, పాల వినియోగం జరిగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విజయ డెయిరీ పాలనే వినియోగించాలని శాసన సభ్యులు సుదర్శన్‌రెడ్డి సూచించారు. విజయ డెయిరీ సంస్థ ఇబ్బందులను అధిగమించేలా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. స్వేచ్ఛా విపణిలో విక్రయించే పాలలో కల్తీ జరుగుతున్న ఉదంతాలు అనేకం వెలుగు చూస్తున్నాయని, పిల్లల అనారోగ్యాలకు కల్తీ కారణమవుతోందని ఆందోళన వెలిబుచ్చారు. కల్తీకి అవకాశం లేకుండా శుద్ధమైన విజయ పాలను పాలను ప్రజలు వినియోగిస్తూ పాడి రైతుల అభ్యున్నతికి దోహదపడాలని పిలుపునిచ్చారు. వీరి వెంట రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సారంగాపూర్ విజయ డెయిరీ యూనిట్ ఉప సంచాలకులు నాగేశ్వర్ రావు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథచారి, పాడి రైతుల సంఘం ప్రతినిధులు సురేష్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

పటాకులు కాల్చేసమయంలో జాగ్రత్త

- కాటన్ దుస్తులు ధరించండి.. పిల్లలను గమనిస్తూ ఉండాలి
- అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి సుధాకర్



మాట్లాడుతున్న అధికారి సుధాకర్

నవతెలంగాణ-కామారెడ్డి

పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి సుధాకర్ సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి జాగ్రత్తలు సూచించారు. నాణ్యతగల టపాకాయలను మాత్రమే లైసెన్స్ దారుల వద్ద నుండి కొనుగోలు చేయాలని, ప్రజల మధ్యలో కాకుండా ఖాళీ స్థలములో మాత్రమే టపాసులు కాల్చాలని సూచించారు. ముందుగా చిన్న పిల్లలు జాగ్రత్తలు పాటించాలనీ, బకెట్లో నీటిని దగ్గర ఉంచుకొని టపాసులు కాల్చాలని తప్పనిసరిగా కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. కుటుంబ పెద్దల సమక్షంలో పిల్లలు టపాసులు కాల్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటిలోపల టపాసులు కాల్చకూడదన్నారు. మండే స్వభావం గల పదార్థాల వద్ద టపాసులు కాల్చవద్దని, పేలని టపాసులు మళ్లీ కాల్చకూడదని ఒకవేళ టపాసులు కాల్చేటప్పుడు ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంటనే సంబంధిత ఆస్పత్రిని సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక డివిజన్ ఇంచార్జ్ సయ్యద్ మహమ్మద్ అలీ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల గోడు పట్టదా..?

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష
- లిక్కర్‌కు మంత్రిని కేటాయించి, విద్యాశాఖను విస్మరించారని విమర్శ

నవతెలంగాణ-కంఠేశ్వర్



దీక్షను ప్రారంభించి మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఆత్మహత్యలే శరణ్యమ అంటూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ధర్నా చౌక్ వద్ద ఫీజు దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఈ దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేస్తాం అని హామీ ఇచ్చిన ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈ రాష్ట్రంలో లిక్కర్ కి మంత్రి ఉండొచ్చుగానీ సమాజాన్ని మార్చే విద్యా వ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మండి పడ్డారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలను 3000 వేలకు పెంచాలని అన్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టల్లో మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవు తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, వీణా, రాజు, వినీత్, అర్షిత, ప్రణయ్, సుజిత్, గోవింద్, ఆదిత్య అరుణ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్‌భారం నిలువరించాం

- సంబరాలు చేపట్టిన బీఆర్ఎస్



సంబరాలు చేపట్టిన బీఆర్ఎస్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఆదేశానుసారం బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కామారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజిబోద్దీన్ ఆధ్వర్యంలో ప్రజల తరపున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబోద్దీన్ మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోపు 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించి విజయం సాధించినట్టు తెలిపారు.

కారుచీకట్లు తొలగి.. వెలుగులు నిండాలి

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఇన్‌చార్జి సీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు.

ప్రజలందరికి దీపావళి పండుగ సందర్భంగా పోలీస్ శాఖ తరపున నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ శుభాకాంక్షలు తెలిపారు. అహంకారం, స్వార్థం, అసూయలతో కూడిన చీకట్లను పారద్రోలి మంచి దీపం వెలిగించి పది మందికి వెలుతురును ఇవ్వాలని తెలిపారు. పిల్లలు బాణ సంచాలు కాల్చేటప్పుడు కుటుంబ పెద్దలు దగ్గర ఉండి తగు జాగ్రత్తలు తీసుకొనగలరు. శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా అందరు సహకరించాలి. ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా సోదర భావంతో మెలగాలని కోరారు.

నవోదయలో ఖాళీ సీట్ల భర్తీకి గడువు పొడిగింపు

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలోని జవహర్లాల్ నవోదయ విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరానికి 9వ తరగతి, 11వ తరగతి ఖాళీల భర్తీకి దరఖాస్తు గడువును నవంబర్ 9వ తేదీ వరకు పొడగించినట్టు ప్రిన్సిపల్ సత్యవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అలాగే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష 8 ఫిబ్రవరి 2025 నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. https://navodaya.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

సఖీ కేంద్రంలో ఐదు సేవలు ఉచితం

- సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భారతి

నవతెలంగాణ-కామారెడ్డి



సమావేశంలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పలువురు

మహిళా అభివృద్ధి, స్త్రీ శిశుసంక్షేమ శాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా మహిళల, బాలికలపై జరిగే హింస నుండి రక్షణ కల్పించుటకు సఖి కేంద్రంలో 5 ప్రకారం సేవలు ఉచితంగా అందజేయనున్నట్టు సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భారతి తెలిపారు. ఉచిత న్యాయ సేవలో భాగంగా బుధవారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ సేవ సదస్సులో సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ, ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి హాజరై మాట్లాడారు. ఇందులో ముఖ్యంగా సఖి కేంద్రం ద్వారా కోర్టులో ఉన్న డివిసి కేస్ మహిళలతో ముఖాముఖి చర్చలు జరిపి కేసుల వివరాలను స్పష్టంగా తెలుసుకున్నారు. అనంతరము జడ్జి మాట్లాడుతూ చట్టపరంగా మహిళలకు రకరకాల చట్టాలు రక్షణ కొరకు ఉన్నాయనీ, తప్పకుండా మహిళలకు న్యాయం జరిగేలాగా చట్టం సహకరిస్తుందని స్త్రీలకు భరోసానిచ్చారు. వీటితోపాటు వివాహ బంధంలో సాంప్రదాయాలు, ఆచారాలు కట్టు బాట్లతో కూడుకొని వివాహ బంధ ఉంటుందని, కాబట్టి వివాహ బంధాన్ని స్త్రీ, పురుషులు ఇద్దరు ఆ బంధాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ప్రస్తుతం గృహహింస కేసులలో మహిళలు ఎలాంటి మనోవేదనకు గురి కాకుండా తనపై తను గౌరవం నమ్మకం పెంచుకొనుటకు బయట సమాజంలో ఏదో ఒక పని చేసుకుని ఆర్థికంగా మెరుగుపడుతూ ఉండాలని ధైర్యాన్ని వెలబుచ్చారు.

వీటితోపాటు సఖి సెంటర్ ద్వారా కోర్టులో ఉన్న గృహ హింస కేసుల బాధిత మహిళల భర్తల, వారి కుటుంబ సభ్యుల ను డి ఎల్ ఎస్ ఏ ద్వార పిలిచి ఇరువైపులా గౌరవమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం త్వరలోనే కల్పిస్తామని జడ్జి హామీ ఇచ్చారన్నారు. అనంతరం జడ్జి సఖి అందిస్తున్న సేవల పట్ల సఖి సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భారతి, లీగల్ కౌన్సిలర్ ముదం నవీన్, సఖి సపోర్ట్ ఏజెన్సీ పద్మపాని సొసైటీ ఫర్ రూరల్ ఎక్సెన్స్ కోఆర్డినేటర్ అరుణిమ, సఖి సెంటర్ సిబ్బంది, 50 మంది బాధిత మహిలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.

మార్కెట్‌లో దీపావళి శోభ

- పూలు, పూజ సామగ్రి కొనుగోలుదారులతో కిటకిట
- అనుమతులు లేకున్నా.. ఎక్కడికక్కడ వెలిసి పటాకుల విక్రయ కేంద్రాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మార్కెట్‌లో దీపాంతలు, మహాలక్ష్మి ప్రతిమల విక్రయాలు



ప్యాలాలు, పుట్నాలు, చెక్కర గడల విక్రయం

దీపావళి పండుగ వేళ.. మార్కెట్‌లు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. మట్టి ప్రమిదలు, పూజసామగ్రి, పువ్వులు కొనుగోలుతో పండుగ శోభ సంతరించుకుంది. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్, శివాజీ చౌక్, ఆర్ఆర్ చౌరస్తా, కంఠేశ్వర్, వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వంటి ప్రాంతాలలో ప్రత్యేక దుకాణాలు వెలిసాయి. దీపావళి పండగకు అవసరమైన దీపాంతులు, పేలాలు, పూలు, పండ్లు, చెరుకు కొమ్మలు, అరటి కొమ్మలు, మామిడి తోరణాలు అన్నింటిని జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిల వద్ద విక్రయాలు చేపడుతున్నారు. మట్టి ప్రమిదలు డజన్‌కు రూ.50 నుంచి 70 రూపాయల వరకు అమ్ముతున్నారు. బంతిపూలు కిలో 100 రూపాయలు పలుకుతుండగా, చామంతులు కిలో రూ. 600, గులాబీలు కిలో 600, పేలాలు ఒక డబ్బా 20 రూపాయలు, చక్కెరబెల్లు కిలో 200 ధర పలుకుతుంది. ధరలు పెరిగినట్టు వినియోగదారులు వాపోతున్నారు.



గోదాం రోడ్డులో బంతిపూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఎక్కడికక్కడ టపాకాయల విక్రయాలు

జన సంచారంలో టపాకాయలు విక్రయించొద్దని, అనుమతి తీసుకొని జనావాసాలకు దూరంగా విక్రయించాలని నిబంధనలు ఉన్నా. పలువురు షరామామూలుగా పటాకులు విక్రయిస్తున్నారు. చిన్న చిన్న గల్లీల్లో మొదలు ప్రధాన రోడ్లపై దుకాణాలు వెలిసాయి. పలువురు ఏకంగా ఇండ్లల్లో సైతం డంప్ చేసుకొని విక్రయాలు చేపడుతున్నట్టు సమాచారం. ఏదైనా అనుకోని ఘటనలు జరిగితే పెనుప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఫైర్, పోలీస్, మున్సిపల్ అధికారులు స్పందించి జనావాసాల్లో విక్రయాలు కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

హమాలీ కార్మికులకు దుస్తులు పంపిణీ


దుస్తులను పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్

నవతెలంగాణ-బోధన్

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా ఏఎంసీ చైర్మెన్ అంకు సంధ్యదాము హమాలీ కార్మికులకు దుస్తులు, స్వీట్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అంకు సంధ్య దాము కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతి ప్రదానం


బహుమతిని అందజేస్తున్న ఇండియన్ గ్యాస్ యజమాని

నవతెలంగాణ-మోర్తాడ్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కవిత ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదానంలో విజేతకు 25 గ్రాముల వెండిని అందజేశారు. దీపావళి సందర్భంగా నూతన కనెక్షన్ పొందిన 25 మంది వినియోగదారులలో లక్కీ డ్రా నిర్వహించగా ఏర్గట్ల గ్రామానికి చెందిన హవీలా లక్కీ డ్రా విజేతగా నిలిచినట్టు మోర్తాడ్ కవిత ఇండియన్ గ్యాస్ యజమాని అంబల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయిల్ కార్పొరేషన్ అధికారులు సేల్స్ ఆఫీసర్ దిలీప్ నాయక్‌కు అంబల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి


బోధన్: మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో


మోపాల్: మాట్లాడుతున్న అధికారులు


ధర్పల్లిలో...

- సబ్ కలెక్టర్ వికాస్ మహతో

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6వ తేదీ నుంచి చేపడుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా సర్వే ప్రక్రియను ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్యూమరేటర్లకు సూచించిన ప్రొఫార్మా ప్రకారం ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఒక ఎన్యూమరేటర్‌కు కేటాయించిన కుటుంబాల వారిగా ఈ సర్వే నిర్వహించాలన్నారు. సర్వేలో పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులను ప్రత్యేకంగా నియమించామని, వారు ఈ సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వేలు చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే మండల ప్రత్యేక అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ విఠల్, మండల అధికారులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ శిక్షణను ఇచ్చారు. ఈనెల 7వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభమవుతుందని, సర్వే సందర్భంగా సిబ్బంది కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలను ప్రభుత్వం అందించే సర్వే పత్రాల్లో పొందుపరచాలన్నారు. సర్వే సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజనేయులు, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలను తయారు చేయనున్నట్టు వివరించారు. ఈ సర్వే 60 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ముని నాయక్, ఎంపీఓ రఫీ అహ్మద్, ఆర్ఐ రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈ వినయ్‌కుమార్, ఏపీఎం చిన్నయ్య, పశు వైద్యాధికారి విట్టల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సీసీలు, సీఏలు, గ్రామ కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : మండలంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే 'సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే'పై మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్ రాము, గోవింద్, తహసిల్దార్ రామేశ్వర్, ఎంపీఓ కిరణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సరిత, వ్యవసాయశాఖ అధికారులు, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది, గ్రామ పంచాయతీ కారోబార్లు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : మండల ప్రజా పరిషత్ భీంగల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. సర్వే ఏ విధంగా నిర్వహించాలో సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు దిశానిర్దేశం చేశారు. సర్వే నిర్వహించినప్పుడు ఎన్యుమరేటర్లు కుటుంబాలతో మర్యాదపూర్వకంగా ఉండాలని, వారు ఇచ్చిన సమాచారాన్ని గోప్యతను పాటించాలని సూచించారు. గ్రామస్తులకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. 01.11.2024 నుంచి 03.11.2024 వరకు ఎన్యుమరేటర్‌లకు కేటాయించిన బ్లాక్‌లో గల కుటుంబాలను గుర్తించి ఇండ్ల జాబితా తయారు చేసుకొని స్టిక్కర్లను అతికించడం తర్వాత తేదీ 06.11.2024 నుంచి తేదీ 18.11.2024 వరకు సర్వే నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షబ్బీర్, మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ, ఎంపీఓ సయ్యద్ జావిద్ అలీ పాల్గొన్నారు. శేఖర్, రవీందర్, రఘువస్ ఉపాధ్యాయులు ఈ సర్వేపై శిక్షణనిచ్చారు. భీంగల్ మండలంలోని 16 మంది సూపర్వైజర్లు, 124మంది ఎన్యుమరేటర్లు, మున్సిపాలిటీలో సూపర్వైజర్లు 3, ఎన్యుమరేటర్లు 42 మంది మంది శిక్షణలో పాల్గొన్నారు.

ధర్పల్లి : ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి సర్వేతోపాటు కుల గణనపై నియమితులైన అధికారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులకు శిక్షణ అందించినట్లు ఎంపీడిఒ బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండారి మాలతి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : కుటుంబ సర్వేపై మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ అధ్యక్షతన ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్స్‌కు ట్రెయినర్లు అశోక్, జగదీశ్వర్ క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్, తహసీల్దార్ కిరణ్మయి, మండల స్థాయి అధికారులు, ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, జాతీయ ఉపాధి హమీ టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు ప్రత్యేకాధికారుల నియామకం

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా సర్వే ప్రక్రియను పర్యవేక్షించడానికి మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నియమించారు. బోధన్ డివిజను లోని బోధన్ మండలానికి ప్రత్యేక అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి విజయ్ కుమార్, ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా అధికారి ప్రదీప్ కుమార్, నవీపేట్ మండల ప్రత్యేక అధికారిగా మల్లికార్జున్, రెంజల్ మండలం ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, సాలూర మండల ప్రత్యేక అధికారిగా నగేష్, రుద్రూర్ మండల ప్రత్యేక అధికారిగా నిర్మల, కోటగిరి మండల ప్రత్యేక అధికారిగా ఏడీఏ వీరస్వామి, పోతంగల్ మండల ప్రత్యేక అధికారిగా అశోక్, వర్ని మండల ప్రత్యేక అధికారిగా రవీందర్ ఏపీడీ డీఆర్డీఏ, చందూర్ మండల ప్రత్యేక అధికారిగా విజయ్ కుమార్ రాథోడ్ మైనింగ్ శాఖ ఏడీ, మోస్రా మండల ప్రత్యేక అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి.రమేష్‌ను నియమించారు. ఇంటింటి సర్వే పూర్తయ్యే వరకు ఆయా మండల ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి నివేదిక అందించే వరకు ఈ అధికారులు పర్యవేక్షించనున్నారు.

తొర్లికొండ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ


ఉన్నతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండలో విద్యార్థిని విద్యార్థులకు ఆనందవల్లి (కేరళ) యూఎస్ఏ ఎన్ఆర్ఐ స్పోర్ట్స్ టి షర్ట్స్‌ను వారి తండ్రి పేరుమీద విపి ఉన్నతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగా జమున, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుదర్శన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గాండ్ల సురేష్, గంగా నర్సయ్య, గ్రామపెద్దలు జానకిరామ్, కాంగ్రెస్ గ్రామ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, భూమేష్, కుమార్, కనక రవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అభయ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

కలకత్తాలో డాక్టర్ అభయ ఘటనపై సిబిఐ సత్వరమే దర్యాప్తు చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆలూరు మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) నాయకులు సింగం గంగామణి, ఆగ్రోలా లావణ్య, మెట్పల్లి లక్ష్మి, వేల్పుల వనజ, పుష్ప, రామగిరి విజయ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపూస ఆపరేషన్ కోసం ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన యల్ల చిన్నుభాయ్ తీవ్రమైన వెన్నుపూస నొప్పితో బాధపడుతూ చికిత్స కొరకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరింది. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించారు. చికిత్సకు ఆర్థిక సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2లక్షల 50వేల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయులతో సమాజ నిర్మాణం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని వివేక్‌నగర్ తాండలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన సురేష్ టీచర్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు జితేందర్ సింగ్, తండా నాయకులు శంకర్, మోతిలాల్, తిరుపతి, నాగేష్, ప్రధానోపాధ్యాయులు కే గంగాధర్, ఉపాధ్యాయులు సుదర్శన్ చారి, సంజయ్, కమల మోహన్, గణేష్ పాల్గొన్నారు.

అర్బన్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అర్బన్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బుధవారం 27వ డివిజన్ ఆనంద్ నగర్, 9వ డివిజన్ ఓల్డ్ నాగారం, 41వ డివిజన్ చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ నగర మేయర్ నీతు కిరణ్ పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనరల్ ఫండ్ ద్వారా ప్రతి డివిజన్‌కు పదిలక్షల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. అందులో భాగంగా నగరంలో పలు డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేయాలని ఇంచార్జ్ మంత్రి జూపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయినట్టు తెలిపారు.

దీపావళి శుభాకాంక్షలు..

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ప్రజలందరికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పార్వదినాన ప్రతి ఇల్లు లక్ష్మీ కాంతులతో విరాజిల్లుతుందని, ఆ వెలుగులు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని కోరారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభం


జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య ప్రారంభించారు. అందులో భాగంగా ఆస్పత్రి ఎంప్లాయిస్ యూనియన్, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్, రిటైల్ కూరగాయల అమ్మకం దారులు, రైస్‌మిల్ ఆపరేటర్ల యూనియన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ యూనియన్ కార్యాలయాల వద్ద ఏఐటియుసి జెండాలను వై.ఓమయ్య, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఏఐటియుసి జెండాను పి.సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.ఓమయ్య మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందని ఆనాడు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని తెలిపారు. బ్రిటీష్ కాలంలోనే కార్మికులకు పిఎఫ్, గ్రాడ్యుటీ చట్టాలను తీసుకువచ్చిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి గత పాలనలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్‌లుగా మార్చడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఇప్పటికైనా కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు టి.చక్రపాణి, పి.హనుమన్లు, జిల్లా నాయకులు రాధా కుమార్, భానుచందర్, ప్రసాద్, పరశురాం, అనిల్, సాయిలు, ఏఐటీయూసీ అనుబంధ రంగాల యూనియన్ కార్యాలయాల వద్ద జరిగిన జెండా ఆవిష్కరణలలో సంబంధిత యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాలు కట్టుదిట్టం


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-పోతంగల్

మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో అక్కడి అధికారులు సరిహద్దు ప్రాంతాలను కట్టుదిట్టం చేశారు. అందులో భాగంగా బుధవారం మహారాష్ట్ర నుంచి తెలంగాణకు, తెలంగాణ నుంచి మహారాష్ట్రలోకి ప్రవేశించే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


సేవా కేంద్రం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వాహకులు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి లాభాలను పొందాలని ఆయన సూచించారు. ఆరుగాలం పండించిన పంటను దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ఎండి మౌలానా, పెద్దల సుధాకర్‌రావు, అష్టం శ్రీనివాస్, క్రాంతి కుమార్, బాబునాయక్, గంగాధర్, కుద్దూస్, మల్ల సాయిలు, అన్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్

పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2, 3 తేదీలలో (శనివారం, ఆదివారం) మెదక్ జిల్లా మసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్ 15) సాఫ్ట్‌బాల్ ఛాంపియ న్‌షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు కె.రోహిత్, ఎం.చందు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఈ నెల 18న ఆర్మూర్‌లో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు వివరించారు. నేడు రాష్ట్రస్థాయికి ఎంపికైన కె.రోహిత్, ఎం.చందును పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆర్.నర్సయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ క్రీడా నైపుణ్యాలతో రాష్ట్రస్థాయి పోటీలలో రాణించాలన్నారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని, నిరంతర అభ్యాసం వలన నైపుణ్యాలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భాషితలో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో బుధవారం పాఠశాల సిబ్బందికి సన్మాన కార్యక్రమంతో పాటు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్‌ను సన్మానించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. పాఠశాలలో వీరూ ఓ భాగమని కొనియాడారు. అంతేకాకుండా వారి కుటుంబ సభ్యులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు కూడా వారిలో ఉన్న సృజనాత్మకత మెలకువలతో వివిధ రకాల దీపాలను తయారు చేసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న కరస్పాండెంట్

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-భిక్కనూర్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సాయా గౌడ్ సోదరుడు బాబా గౌడ్, కాచాపూర్ గ్రామంలో మాజీ వార్డు సభ్యురాలు అనిత ఇటీవల కాలంలో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వేంట సొసైటీ చైర్మన్లు భూమిరెడ్డి, వెంకట్ రెడ్డి, రాజా గౌడ్, మాది ఏఎంసీ డైరెక్టర్ గోపాల్, మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలి

- సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు నాయకులు కోరారు. బుధవారం బాన్సువాడ డివిజన్ పరిధిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి సబ్‌కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అన్నదమ్ములుగా ఉన్న ఎస్సీ ఉపకులాలను విడదీయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గైని ప్రవీణ్ కుమార్, మల్లార్ సాయిలు, వినోద్ కుమార్, మేకల సాయిలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6 నుంచి ఇంటింటి సర్వే


లింగంపేట్: సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో


నాగిరెడ్డిపేట్‌లో..


దోమకొండలో..

- ఏ ఒక్క ఇల్లు వదలకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలి
- అన్ని అంశాలపై సమాచారం సేకరించాలి
- ఎన్యూమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు శిక్షణ

నవతెలంగాణ-బృందం

నవంబర్ 6వ తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు సూచించారు.ఏ ఒక్క ఇల్లు వదలకుండా ప్రతి ఇంటిని సర్వే చేసి, పొందుపరిచిన అంశాలను సేకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాల్లో ఎన్యూమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు బుధవారం ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ఆర్‌డిఓ మన్నే ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటి సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఫార్మాట్ ప్రశ్నావళిలోని అన్ని అంశాలకు సంబంధించి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. ఏ ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సర్వే చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు లేకుండా వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి తహసిల్దార్ మహేందర్, ఎంపీడీవో లక్ష్మి,ఎంపీ ఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్: లింగంపేట్ మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో నరేష్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్వే సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నవంబర్ 6 నుండి సమగ్ర కుటుంబ సర్వే కుల గణన సర్వే ఇంటింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు సర్వేలో పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి అబ్జర్వర్, గంగాధర్, చంద్రశేఖర్, విద్యాధికారి షౌకత్ అలీ, ఏపీఎం శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

సర్వేపై అవగాహన సదస్సు

నాగిరెడ్డిపేట్: నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ ఎంపీడీవో ప్రభాకర్ చారి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, ఏన్యుమరేటర్లకు ఇంటింటి సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే కుల గణన పగడబందిగా నిర్వహించాలని పలు సలహాలు సూచనలు చేశారు.

దోమకొండ: సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, కుల, గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి జ్యోతి ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి అవగాహనా శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఒక్క ఇంటిని వదలకుండా అన్ని ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రతి అంశానికి సంబంధించిన వివరాలు సూపర్ వైజర్లు ఎన్యుమారెటర్లు సమన్వయంతో సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సంజయ్ రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండల స్థాయిలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే నిర్వహణ కోసం ఎన్యుమరేటర్లకు సూపర్‌వైజర్‌లకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ చందర్ నాయక్ ఎంపీడీవో సంతోష్ కుమార్ ఎంపీ ఓ సురేందర్ రెడ్డి మండల స్థాయి అధికారులు శిక్షకులు విష్ణువర్ధన్ రెడ్డి హెడ్మాస్టర్ కలవరాల్ పాల్గొన్నారు.

నిజాంసాగర్: మండల కేంద్రంలోని మహిళా మండల సమైక్య కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై మండలంలోని అధికారులకు ఎంపీడీవో గంగాధర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చేనెల ఆరు నుంచి రాష్ట్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నవంబర్ 1 నుండి 3 వరకు మండలంలోని గ్రామాలలో ప్రైమరీ డాటా తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సర్వేకు సంబంధించి పలు సూచనలను ఆయన చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: నవంబర్ ఒకటో తేదీ నుండి జరగబోయే సమగ్ర ఇంటింటి సర్వే ఎన్యుమరేటర్స్‌కు, సూపర్వైజర్లకు రైతు వేదికలో శిక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షణలో మండలం నోడల్ అధికారి నాగరాజు, మద్నూర్ తాసిల్దార్ ఎండి ముజీబ్, డోంగ్లి తాసిల్దార్ రేణుక చౌవాన్, ఎంపీడీవో రాణి, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, మండల వ్యవసాయ అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్ ఉపాధి హామీ సహాయకులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: గాంధారి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేపై శిక్షణ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడివో రాజేశ్వర్, ఎంపీవో,పి ఆర్ ఏ ఈ , ఆర్ డబుల్ ఎస్ఏఈ, టిఓటి అంగన్‌వాడీ సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణన-2023 సర్వేపై అందరూ అవగాహన కలిగి ఉండాలని బీర్కూర్ నాయబ్ తహశీల్దార్ రవికుమార్ సూచించారు. బుధవారం బీర్కూర్ రైతు వేదిక భవన్‌లో పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడీ టీచర్లకు ఇతర ఉద్యోగులకు కులగణన సర్వేపై వారు శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాలకు చెందిన వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపడుతుంది. వచ్చేనెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్వేను ప్రారంభించనున్నారని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే జరుగుతున్న అంశాలపై ముందుగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌నకు లోబడి ఈ సర్వే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్, తహసీల్దార్ లత, ఎంపీడీవో భారతి, ఎంపీవో మహబూబ్, ఎంపీఎస్వో రమణ, ఏపీఎ గంగాధర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, ఐకేపీ సీసీలు, వీవోఏలకు శిక్షణ ఇచ్చారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుమలత తదితరులు పాల్గొన్నారు.


సదాశివనగర్‌లో..


నిజాంసాగర్‌లో..


గాంధారిలో..

బస్టాండ్‌లో ఉన్న వైన్స్ తొలగించాలి

నవతెలంగాణ-బిచ్కుంద


సీఐకి వినతిపత్రం అందజేత

మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం పక్కనే ఉన్న పర్మిట్‌రూమ్ వెంటనే తొలిగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ, తహసీల్దార్, పోలీస్ ఎస్ఐలకు ఫిర్యాదు చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా సెక్రెటరీ శెట్టిపల్లి విష్ణు మాట్లాడుతూ.. బస్టాండ్ సమీపంలో వైన్స్, పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయడం వలన బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి ఉన్న స్త్రీలు, విద్యార్థిని, విద్యార్థులు మద్యం సేవించిన వ్యక్తుల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మద్యం మత్తులో ద్విచక్ర వాహనాలు అధిక వేగంతో నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే బస్టాండ్ ప్రాంతంలో ఉన్న వైన్స్, పర్మిట్ రూమ్ తొలగించాలని కోరడం జరిగిందని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు గంగరాజు, ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి, మండల సెక్రెటరీ బాలు, కార్యకర్తలు ఉన్నారు.

స్కాలర్‌షిప్ బకాయిలను చెల్లించాలి

- సమాధికి వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

పాలకులు, ప్రభుత్వాలు మారినా విద్యార్థుల గోడు తీర్చేవారు కరువైయ్యారని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెట్స్ బ్లాక్(ఏఐఎస్‌బీ), బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ పట్టణంలోని శ్మశానవాటికలో ఓ సమాధికి వినతిపత్రం అందజేసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. పేదలు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. వెంటనే విడుదల చేయాలని, లేకుంటే ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. వీరి వెంట వివిధ విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఖరారు

నవతెలంగాణ-పిట్లం


మాట్లాడుతున్న నాయకులు

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అభీష్టంతో స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు సూచనల మేరకు కమిటీ ఎన్నిక చేసినట్టు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకు లు, అడ్వకేట్ రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్థానిక మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందిన చీకోటి మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మండలంలోని తిమ్మా నగర్ గ్రామానికి చెందిన మా రెడ్డి కృష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్టు ఆయన వెల్లడించారు. కాగా చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు 16 మంది సభ్యులతో నూతన పాలకమండలి నియమించినట్టు తెలిపారు. నూతనంగా నియమిం పబడిన పాలకవర్గం పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థ గత ఎన్నికలలో కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరం సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయ న సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, నాగిరెడ్డి, సాయి రెడ్డి, శపథం రెడ్డి, మా రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కుమ్మరి శేఖర్, అఫ్రోజ్, మైనార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాన్సువాడ మండలం కొల్లూరు, బీర్కూర్ మండలం దామరంచ శివారు ప్రాంతాల్లో ఉన్న రహదారి మధ్యలో బాన్సువాడ మండలం బోర్లం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పోచయ్య తన మోటారు సైకిలుపై బీర్కూరు నుంచి బాన్సువాడకు వస్తుండగా మార్గం మధ్యలో రోడ్డుపై ఉన్న ఐచర్ వాహనాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బీర్కూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సురేందర్ పరామర్శించారు. మండల పరిధిలోని అడవి లింగాల గ్రామానికి చెందిన పోలీస్ శ్రీనివాస్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలంలోని శివనగర్ గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియడంతో ఆయన పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రముఖ న్యాయవాది ఇమ్మాన్యుల్ మృతిచెందడంతో ఆయన ఇంటివద్దకు వెళ్లి నివాళ్ళు అర్పించారు. అనంతరం పార్థీవదేహం వద్ద సాంప్రదాయ పద్ధతిలో ప్రార్థన చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, యెల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు,మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు, నాయకులు నాగం సురేందర్, నెల్లి గోపాల్, నాగం పరంధాములు, శివనంది,దయాకర్ వంజరి రవి తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా లక్ష్మీ ప్రసన్న

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న బుధవారంబాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏం పి డి వో రాజేశ్వర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పోతంగల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలం లోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్‌కె శిరిన్ రాష్ట్ర స్థాయి ఎస్.జి ఆఫ్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, పిడి నాగరాజ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 14 విభాగంలో 200 మీటర్స్ రన్స్ నందు ప్రతిభ చాటినట్లు తెలిపారు. వీరు నవంబర్ 8 నుండి 11 వరకు ఖమ్మం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ సాధించిన విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పౌర హక్కులపై అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని అంతంపల్లి గ్రామంలో బుధవారం పౌరహక్కులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని రెవెన్యూ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలయ్య మాట్లాడుతూ ప్రతి నెల చివరి తేదీ నాడు నిర్వహించే సివిల్ రైట్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులందరూ కులాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని, కులంతో దూషించకుండా సమానత్వం అనే భావనతో ఒకరికొకరు సహకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి, మాజీ సర్పంచ్ మధు మోహన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

నవంబర్ 3న చలో కామారెడ్డి ధర్మయుద్ధ సభ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయడంలో జాప్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తూ అక్టోబర్ 28వ తారీఖు నాడు తలపెట్టిన హలో మాదిగ చలో కామారెడ్డి ధర్మ యుద్ధ సభ వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని తిరిగి నవంబర్ 3వ తేదీనా కామారెడ్డిలోని ఇఎస్ఆర్ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ మద్దతుదారులు, యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న టి.అశోక్ రావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర విభాగం నుండి పీహెచ్డీ పట్టాను అందు కున్నారు. "భారతదేశంతో ఆగ్నేయాసియా దేశాల సంబంధాలు, లుక్ ఈస్ట్ పాలసీ ఒక అధ్యయనం" అనే అంశం పై ప్రొఫెసర్ జి. రామ్ రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేయగా పట్టాను అందుకున్నారు ఈ సందర్భంగా కళాశా ల ప్రిన్సిపల్ కె. అశోక్, సిబ్బంది శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

రెండు గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని కన్నా రెడ్డి , ధర్మారెడ్డి రెండు గ్రామాలలో బుధవారం రోజు పశువులకు గాలికుంట నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్య అధికారి రవికుమార్ తెలిపారు. రెండు గ్రామాల్లో 211 పశువులకు గాను టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది అరుణ్ , గౌస్ తదితరులు ఉన్నారు.

చదువుకున్న వారే సైబర్‌నేరగాళ్లకు చిక్కుతున్నారు

- అవగాహన సదస్సులో బ్యాంక్ అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కాలేజ్ చైర్మన్ గురువేందర్‌రెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు డిజిటల్ ఫ్రాడ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ వరప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ వీరేంద్ర ప్రసాద్ హాజరై వివరించినట్టు కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ డిజిటల్ ఫ్రాడ్ కు గురి అయ్యే వారిలో ఎక్కువగా చదువుకున్న వారే ఉంటున్నారని వారికి సరైన అవగాహన లేకుండా లింకులను ఓపెన్ చేయడం వల్ల డిజిటల్ ఫ్రాడ్‌కు గురి అవుతున్నారు అన్నారు. మొబైల్ ఫోన్ వాడుతున్న సమయంలో మనం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ ఫ్రాడ్‌పై విద్యార్థులకు విధిగా అవగాహన అవసరమని, తోటి వారికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్ఫూర్తి డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కనకయ్య, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్‌కు 12 కంప్యూటర్లు అందజేత

నవతెలంగాణ-బీబీపేట్


చెక్కు అందజేత

బీబీపేట్ మండల కేంద్రంలో గల తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలకు 1985 -86వ బ్యాచ్‌కు చెంది న విద్యార్థి 12 కంప్యూటర్లు అందజేశారు. ఇక్కడి నుంచి ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా ఉన్నత స్థానంలో స్థిరపడి, నేడు ఢిల్లీ కెనరా బ్యాంక్ రీజీయన్‌కు ఏజీఎంగా పనిచేస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థి అయినా చింతకింది కళాకార్.. ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై తర్ఫీదు ఇవ్వడానికి కెనరా బ్యాంకు ఫండ్ ద్వారా ఒక లక్ష 50 వేల రూపాయలతో 12 కంప్యూటర్లను ఇచ్చినట్టు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఈ పాఠశాలకు, ఇప్పుడు పని చేస్తున్న ఉపాధ్యాయ బృందంకు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అద్భుత మైనటువంటి అవకాశాన్ని విద్యార్థులకు అందించినటువంటి చింతకింది కళాకార్ ను ను ఉపాధ్యాయ బృందం తరఫున,విద్యార్థుల తరఫు న పాఠశాల ఉపాధ్యాయులు దుద్దెల్ల విశ్వమోహన్ అభినందనలు తెలియజేశారు.

ప్రజలు తమ హక్కులు తెలుసుకోవాలి

నవతెలంగాణ-మద్నూర్


మాట్లాడుతున్న గిర్దావర్

ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఒక్కో నెలలో ఒక్కో గ్రామంలో నిర్వహిస్తున్నట్లు మద్నూర్ మండల గిర్దావర్ యం. శంకర్ తెలిపారు. బుధవారం పెద్ద శక్కర్గ గ్రామంలో రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలు తమ హక్కులను తెలుసుకొని వినియోగించుకొవాలని అన్నారు. ఇతరుల నుండి ఏవైనా హక్కులకు భంగం కలిగించినా, కుల వివక్ష చూయించిన తక్షణమే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల గిర్దావర్ యం శంకర్ , సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఆఫీసర్ సందీప్, కానిస్టేబుల్ ఓంకార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన 68వ ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో షార్ట్ పుట్ అండర్ 14 బాలుర విభాగంలో జిల్లా పరిషత్ హై స్కూల్ సదాశివనగర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం అదెయ్ సింగ్ , రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థి విజయం సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యమ్. దామోదర్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీ హనుమంత్ రెడ్డి గ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
4
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

డీవీ కృష్ణ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి

● పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

విప్లవ నాయకుడు, కమ్యూనిస్టు నేత సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ దుర్గంపుడి వెంకటకృష్ణ (డివికె) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో నవంబర్ 9న ఆర్మూర్‌లో నిర్వహించనున్నట్టు సబ్ డివిజన్ కార్యదర్శి బి.కిషన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, ఒమని, బాబు, అరెన్ బాబు, సేతు, ఎల్లయ్య, పివైఎల్ నాయకులు గంగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-రెంజల్


పశువుకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి

మండలంలోని సాటాపూర్ గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్టు పశువైద్యాధికారి డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పశువైద్యాధికారులు నాగరత్న, గంగరాజు, సిబ్బంది నవీన్, లక్ష్మణ్, సావిత్రి, గోపాలమిత్రలు యశ్వంత్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామంలో మంగళవారం రాత్రి ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.7350 అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

పడగల్ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్(వేల్పూర్)

మండలంలోని పడగల్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జమాలుద్దీన్, మల్లేష్, ప్రశాంత్, శ్యామల, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, ఉపాధ్యాయులు శంకర్, రాకేష్ కుమార్, నాగరాజ్, ప్రవీణ్, అజయ్, పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలో పట్టుబడిన అల్ఫ్రాజోలం

నవతెలంగాణ-బోధన్

సాలూర అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర బస్సులో నిషేధిత ఆల్ప్రాజోలం లభించిందని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. మహారాష్ట్ర బస్సును తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ఉన్న బ్యాగును తీసుకుని పారిపోతుండగా అతనిని పట్టుకుని బ్యాగును తనిఖీ చేయగా అందులో 21 ప్యాకెట్ల ఆల్ప్రాజోలం లభించిందని, దానిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

టోల్ ఫ్రీ 1912తో మెరుగైన సేవలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యుత్ వినియోగదారుల కోసం విస్తృతమైన సేవలందించేందుకు గానూ ప్రజలకు 24/7 అందుబాటులో ఉండేలా 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు తమ సేవల్లో అంతరాయంపై టోల్ ఫ్రీ సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు.

ఆర్టీసీలో కారుణ్య నియామకాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాదు రీజియన్‌లో కారుణ్య నియామకాలలో భాగంగా 33 మంది పురుష అభ్యర్థులను, కరీంనగర్ రీజియన్‌లో 18 మంది మహిళా అభ్యర్థులను, నిజామాబాద్ రీజియన్‌లోనే కండక్టర్ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్టు రీజినల్ మేనేజర్ కే.జానీరెడ్డి తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను బుధవారం అందజేశారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎల్.లక్ష్మీ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాధురి తెలిపారు. ఆర్మూర్ మండలం కల్లెడ గ్రామంలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన లక్ష్మిని సెలెక్టర్లు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారని ఆమె తెలిపారు. నవంబర్ 2 నుంచి మూడు రోజులపాటు ఆసిఫాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో లక్ష్మి పాల్గొంటుందని ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన లక్ష్మిని, శిక్షణ ఇచ్చిన పిడి మాధురీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం సభ్యులు అభినందించారు.

జాతీయస్థాయి యోగా పోటీలలో విజయ్ విద్యార్థి


ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న విద్యార్థి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 49వ జాతీయస్థాయి సబ్ జూనియర్, జూనియర్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024-25 పోటీలు ఇందిరాగాంధీ స్టేడియం, హిమాచల్ ప్రదేశ్‌లో ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించారు. 26 రాష్ట్రాలకు చెందిన సాధకులు ఈ పోటీలలో పాల్గొనగా విజయ్ హైస్కూల్లో 4వ తరగతి చదివే ఎం.అనుల్ సబ్ జూనియర్ బాలుర విభాగంలో పాల్గొని ప్రశంసాపత్రాన్ని బహుమతిగా అందుకున్నాడు. ఈ సందర్భంగా 35 సంవత్సరాలకు పైబడిన శిక్షకులకు అందించిన ప్రోత్సాహక బహుమతులలో శిక్షకురాలు 6వ స్థానాన్ని ఇచ్చిన ఎ.రజితను శాలువాతో, చిన్నారి యం.అన్షుల్‌ను మెమెంటోతో విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా.అమృతలత సత్కరించారు.

వెలుగులకే అందాలు..

ఆకర్షిస్తున్న మట్టి ప్రమిదలు..

దీపావళి అంటే ప్రమిదలే కీలకం. మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించడం పాత రోజుల్లో కనిపించేది. కానీ క్రమక్రమంగా అవి కొత్త రూపు సంతరించుకున్నాయి విభిన్న ఆకృతుల్లో వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. మట్టి నుంచి గాజు మెటల్‌తో తయారు చేసిన ప్రమిదలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నవి. రెగ్యులర్‌గా ఇలాంటి రెడీమేడ్ దీపాలు వివిధ డిజైన్లతో మార్కెట్లో లభిస్తున్నవి. అంతేకాదు ఇంపార్టెంట్ దీపాలు సైతం మార్కెట్లో లభిస్తున్నవి. లేట్ క్యాండిల్స్ వంటివి దీపావళికి సరికొత్త కలను చేకూరుస్తున్నవి. మట్టి ప్రమిదల్లోనూ హ్యాండ్ ప్రింట్ డిజైన్స్ లభిస్తున్నవి. అయితే వీటన్నిటిని ఇప్పుడు మార్కెట్ వెళ్లి కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ఆన్లైన్లోనే విక్రయిస్తున్నారు. మట్టి ప్రమిదలు లేకుండా దీపావళి పండుగను ఊహించలేం. దీపావళి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణంలోని వివిధ రకాల మట్టి పింగాణి ప్రమిదలను వీధుల్లో విక్రయానికి ఉంచారు. లక్ష్మీదేవి, వినాయకుడు, వెంకటేశ్వర స్వామి, తదితర దేవతామూర్తులు ఉన్న ప్రమిదలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అంతేకాక ఏనుగు, హంస శంకు ఆకారం, కొబ్బరికాయ, కల్వ పువ్వు తదితర ఆకారంలోకి ప్రమిదలను పట్టణవాసులు అధికంగా కొనుగోలు చేయడం ప్రారంభించారు.



● అందుబాటులో.. విభిన్న మట్టి ప్రమిదలు

● కొనుగోలు చేస్తున్న మహిళలు

నవతెలంగాణ-ఆర్మూర్

దీపావళి రోజు ప్రతి ఇల్లు దీపాల వరసలతో కళకళలాడుతుంది. ఈ దీపాలను వెలిగించుకునేందుకు ఉపయోగించే ప్రమిదల ఎంపిక మొదలైంది. ముఖ్యంగా మట్టి ప్రమిదలకు ఇచ్చే ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. ఈ ప్రమిదలకున్న ప్రాధాన్యత దృష్ట్యా ఈసారి వ్యాపారుల విభిన్న రకాలైన ఆకారాలలో ప్రమిదలను తయారుచేసి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు.

సంతోషంగా జరుపుకుంటాం..



ప్రతి సంవత్సరం దీపావళి పండుగను సంతోషంగా జరుపుకుంటాం. ఇంటిముందు దీపాలు వెలిగించడంతో ఇల్లంతా దీపాల కాంతుల్లో వెలిగి పోతుంది. ప్రతి ఇంటింటా కాంతులు వెదజల్లేది మట్టి ప్రమిదలే.

– వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్, ఆర్మూర్.

విభిన్న రూపాల్లో ఉన్న ప్రమిదలతో



దీపావళి రోజు ఇంటి ముందు విభిన్న రూపాల్లో ఉన్న ప్రమిదలలో దీపాలు వెలిగిస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనిపిస్తుంది. ఇంటిని నిత్య నూతనంగా చేసేది ప్రమిదలే.

– కోసపత్రి కవిత కాశీరాం, 9 వార్డు కౌన్సిలర్, మామిడిపల్లి.

వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి..

ఆన్లైన్ మార్కెట్‌లోనే కాకుండా బహిరంగ మార్కెట్‌లోనూ ప్రమిదలకు అంతే గిరాకీ ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. వీటిని ప్రత్యేకంగా గుజరాత్, సూరత్, రాజస్థాన్, కలకత్తా, మధ్యప్రదేశ్, ఉబ్లీల నుండి తెప్పిస్తున్నారు. చూడడానికి అందంగా ఉండి వివిధ ఆకృతుల్లో ఉండి చూడముచ్చటగా ఉండడంతో మహిళలు వీటిని కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. డజను ప్రమిదలు 50 రూపాయల నుండి మొదలుకొని 500 వరకు సైతం ధర పలుకుతున్నాయి. ఫ్లోటింగ్ క్యాండిల్స్ 20 రూపాయల నుంచి వంద రూపాయల వరకు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ధర ఎక్కువైనప్పటికీ వీటిని కొనుగోలు చేసేందుకు మహిళలు ఆసక్తి కనపరుస్తున్నారు. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం వీటిని కొనేందుకు ముందుకు వస్తున్నారు.





ఆర్డర్ చేస్తే చాలు ఇంటికే..

కేవలం ప్రమిదలు మాత్రమే కాకుండా రంగురంగుల విద్యుత్ దీపాలు సైతం ఆన్లైన్లో లభిస్తున్నాయి. జిగేల్‌మనే వెలుగుల్లో ఇంటికి కొత్త శోభను చేకూర్చే ఇలాంటి విద్యుత్ దీపాల వైపు ఇప్పుడు ప్రతి ఒక్కరూ మొగ్గు చూపుతున్నారు. ఇంటిని అందంగా అలంకరించుకునేందుకు డెకరేషన్ ఐటమ్స్ సైతం ఆన్లైన్లో లభిస్తున్నాయి. వీటితో పాటు నోరూరించే మిఠాయిలు, డ్రైఫ్రూట్స్ అందమైన ప్యాకింగ్‌లతో ఆకర్షిస్తున్నాయి.

పట్టణంలో..

పట్టణంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మామిడిపల్లి చౌరస్తా, పెర్కిట్ తదితర ప్రాంతాలలో ప్రమిదల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. గత రెండు సంవత్సరాల కంటే ఈసారి విభిన్న రూపాల్లో ఉన్న ప్రమిదలు కొనుగోలుకు ఇష్టపడుతున్నారు.

సన్న రకాలకు బోనస్ తప్పక అందిస్తాం

● ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సన్న రకాల ధాన్యానికి రూ.500 బోనస్ తప్పకుండా అందిస్తామని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగేపూర్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలకు 500 రూపాయల బోనస్ తప్పక అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. గత ప్రభుత్వం స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల సీఎంఆర్ బియ్యాన్ని రైస్‌మిల్లర్లు బాకీ ఉన్నారని వారిపై చర్యలు తీసుకుంటున్నామని, 90 శాతం సీఎంఆర్ బియ్యాన్ని తిరిగి ఇచ్చిన రైస్ మిల్లులకు ధాన్యం కేటాయిస్తున్నామని అన్నారు. విజయ డైరీ 100 కోట్ల అప్పుల్లో ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి 50 కోట్ల అప్పులను తీర్చారని పాడి రైతులకు లీటరుకు పది రూపాయలు అదనంగా అందిస్తున్నామని అన్నారు. యువతకు ఉద్యోగాలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. యువత ఆధునిక వ్యవసాయంపై దృష్టి పెట్టి పండ్లు, కూరగాయలు పండిస్తే తమవంతుగా డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల తెలంగాణ చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్, జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్‌చందర్, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

70వ ఉమ్మడి జిల్లా సీనియర్ మహిళ, పురుషుల బాల్ బ్యాట్మెంటన్‌ల ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆదేశానుసారం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 2న విజయ్ హైస్కూల్ గ్రౌండ్స్ ఆర్మూర్ 70వ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సీనియర్ మహిళ, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపికచేసి హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్వహించే 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు పంపుతామని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్ తెలిపారు.

కేజీబీవీలో ఏఎన్ఎం, అకౌంటెంట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన 2024-25 సంవత్సరానికి మెరిట్ కం రోస్టర్ ప్రతిపాదికన భర్తీ చేయుటకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని విద్యాశాఖ అధికారి ఎన్‌వి దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకౌంటెంట్ పోస్టు ఖాళీలు 2, ఏఎన్ఎం ఖాళీలు 5 ఉన్నాయని పేర్కొన్నారు. అకౌంటెంట్‌లో 1 ఎస్సి, 1 ఎస్టీకి ఉన్నాయని వారు బీకాం కామర్స్ పూర్తి చేసి ఉండాలని దానితోపాటు బేసిక్ కంప్యూటర్ కోర్స్ ఎంఎస్‌వర్డ్, ఎంఎస్ఎక్స్‌ఎల్ పూర్తిచేసి ఉండాలని, ఏఎన్ఎంకు ఇంటర్మీడియట్‌తో పాటు ఏఎన్ఎం ట్రైనింగ్ సర్టిఫికెట్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థతో కలిగి ఉండాలని అందులో ఎస్సీ 1, బీసీ-ఏ 1, ఓసి 2, వీహెచ్ 1 చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

అందుకు నవంబర్ 5న జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, సమగ్ర శిక్షణ రూం నెం 117లో దరఖాస్తు ఫారంలు, విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ కాపీలతో జతపరిచాలని తెలిపారు.

బోధన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బస్సు సౌకర్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బస్సు సౌకర్యం కల్పించినట్టు బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్, వర్ని, బాన్సువాడ, మెదక్ వాసులకు అనుకూలంగా ఉంటుందని, కనుక ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవంబర్ 4వ తేదీ నుంచి బోధన్ నుంచి వర్ని, బాన్సువాడ, మెదక్, నర్సాపూర్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు నూతనంగా సూపర్ లగ్జరీ సర్వీస్‌ను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సర్వీసు బోధన్ నుండి సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి బాన్సువాడ, మెదక్, నర్సాపూర్, జే.బి.ఎస్. మీదుగా రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్ట్‌కు రాత్రి 12 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఎయిర్ పోర్ట్ నుండి ఉదయం 5.15 గంటలకు బయలుదేరి బోధన్‌కు 11.10 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. బోధన్ నుండి ఎయిర్‌పోర్ట్‌కు ఒక్కరికి చార్జి రూ.590 ఉందని, ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించారు. బోధన్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు 7763, ఎయిర్ పోర్టు నుంచి బోధన్ వరకు 7764 సర్వీస్ నెంబర్‌లతో ఆన్లైన్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే ప్రస్తుతమున్న బోధన్-పామూరు సర్వీసుకు అదనంగా మరొక సర్వీస్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వీస్ బోధన్ నుంచి మధ్యాహ్నం 3.45 గంటలకు బయలుదేరి ఉదయం 6.15 గంటలకు పామూరు చేరుకుంటుందని, తిరిగి సాయంత్రం 7 గంటలకు పామూరు నుండి బయలుదేరి ఉదయం 8.45 గంటలకు బోధన్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని బోధన్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



దీపావళి వేడుకలో పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ శివారులోని గాంధీనగర్‌లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో దీపావళి సంబురాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పరిపాలన అధికారి పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ వరి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ రేగుంట దేవేందర్, ఏఎంసి చైర్మన్ పాలెపు నరసయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చయ్య, సొసైటీ డైరెక్టర్ రెంజర్ల మహేందర్, మండల వ్యవసాయ అధికారిణి రమ్యశ్రీ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్, సంఘం డైరెక్టర్లు, విండో కార్యదర్శి శంకర్, గ్రామ రైతులు, సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

5న సర్వసభ్య సమావేశం

- ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సాయిబాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నవంబర్ 5న ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశాన్ని నగరంలోని దుబ్బలో గల బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సాయిబాబు తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవా కార్యక్రమాలకు సంబంధించిన అంశాలు మనశ్శాంతి కోవెల ఆశ్రమ ట్రస్ట్‌కు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ సమావేశంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దారం గంగాధర్, చందా జగన్ మోహన్, పట్టేవార్ శ్రీనివాస్, రాచర్ల రాజేష్ శర్మ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద దూకి వివాహిత ఆత్మహత్య

- అర్సపల్లి గేటు సమీపంలో ఘటన

నవతెలంగాణ-కంఠేశ్వర్

రైలు కింద దూకి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని నగర శివారులో అర్సపల్లి గేటు సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ సాయరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ మండలం ఆచన్‌పల్లికి చెందిన అసది సుజాత (38)కి, అర్సపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అసధి రవితో 14 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహమైంది. మంగళవారం రాత్రి సుజాత పక్కింటి వారితో గొడవ పడి ఇంటి నుంచి రాత్రి బయటకు వెళ్ళగా.. భర్త అంతటా వెతికాడు. ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం రైలు పట్టాల పక్కన మృతదేహం కనిపించింది. దీంతో భర్త పోలీసులకు సమాచారం అందజేశాడు. తన భార్య మృతిపై తనకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

- ఆడపిల్లలకు ఆత్మరక్షణ చాలా అవసరం
- జిల్లా సెషన్ జడ్జి సునీత కుంచాల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని.. కష్టపడి చదివి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా సెషన్ జడ్జి సునీత కుంచాల అన్నారు. నేటి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ చాలా ముఖ్యమని, అందుకోసం శిక్షణ తీసుకొని తనకుతాను కాపాడుకోవాలని సూచించారు. బుధవారం డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్ జడ్జ్ సునీత కుంచాల మాట్లాడుతూ.. విద్యార్థినీలు వ్యక్తిగత ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఏదైనా సమస్య ఉన్నప్పుడు తమ తోటి స్నేహితులతో చర్చించుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు ఏదైనా సమస్య ఉంటే 1098కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండనివారు వాహనాలు నడిపిస్తే చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినీలు పరీక్షలలో నెగ్గకపోతే నిరాశ, నిస్పహలకు లోనుకాకుండా మళ్ళీ మళ్ళీ ప్రయత్నించాలని.. విజయం తప్పకుండా వరిస్తుందని సూచించారు. అంతకుముందు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి క్రీడాకారులు గోల్డ్‌మెడల్ అందుకున్న కప్‌ను గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నళిని జడ్జ్‌కు చూయించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజశ్రీ, మండల ప్రత్యేక అధికారి పల్నాటి యోహన్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపిడిఓ రవీందర్‌తోపాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా సెషన్ జడ్జి సునీత కుంచాల


జిల్లా జడ్జితో విద్యార్థులు

దుండగుల మీద చర్యలు తీసుకోకపోవడం దారుణం

- జిల్లా సహాయ కార్యదర్శి జేపీ గంగాధర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై ఘటన జరిగి నేటికీ నాలుగు నెలలు కావస్తున్న దుండగుల మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జేపీ గంగాధర్ అన్నారు. బుధవారం మండలంలోని మేంట్రాజ్‌పల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన మహిళలకు స్వేచ్ఛ లేకపోవడం సిగ్గుచేటన్నారు. డాక్టర్ మహిళా అభయకు జరిగిన అన్యాయం ఎవరికి జరగకూడదని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ దుండగుల మీద కఠినమైన శిక్ష లేదా ఉరితీయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని దేశ హోంమంత్రి ప్రగల్భాలు పలుకుతున్నా, ఇంకోపక్క పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ ఘటనపై నోరు మెదపాకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే అభయకు జరిగిన ఘటన దేశ మహిళలు మర్చిపోలేరని, ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో నాయకులు పివైఎల్ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి, మహిళా నాయకురాలు స్వప్న, మండల నాయకులు సాయిలు, లక్ష్మి తదితరులు ఉన్నారు.

అవినీతి నిర్మూలన అందరి బాధ్యత

- సీనియర్ డిజిఎం ప్రభాకర్
- డిచ్‌పల్లిలో పవర్ గ్రిడ్ ఉద్యోగుల ర్యాలీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అవినీతి నిర్మూలన అందరి బాధ్యతని సీనియర్ డిజిఎం ప్రభాకర్ అన్నారు. బుధవారం అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ బస్ స్టాండ్ నుంచి మార్కెట్ రోడ్ నుంచి రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా సీనియర్ డిజిఎం ప్రభాకర్ (మిట్టపల్లి పవర్ గ్రిడ్) మాట్లాడుతూ.. దేశం ముందుకెళ్లాలంటే అభివృద్ధి చెందాలంటే, అవినీతిని అంత మొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ ర్యాలీలో మేనేజర్ చంద్రమౌళి, పవర్‌గ్రిడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంబురాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారం పడకుండా బీఆర్ఎస్ పార్టీ పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఇఆర్సీని ఒప్పించి విజయం సాధించినందుకు బుధవారం సంబరాలు నిర్వహించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆ తరువాత టపాసులు కాల్చి నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలపై భారీ విద్యుత్ చార్జీలు మోపకుండా ఈ ఆర్‌సికి తమ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించిన వర్కింగ్ ప్రెసిడేంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ్ కిషన్‌రావు, సిర్పరాజు, సుధాం రవిచందర్, దండు శేఖర్, సత్యాప్రకాష్, ఎనగందుల మురళి, నవేద్ ఇక్బాల్, నీలగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలు విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసే చేప పిల్లలను మండలంలోని ముల్లంగి గ్రామంలోని మల్ల చెరువులో మాజీ ఎంపీపీ సిహెచ్ నర్సయ్య, సహకార సొసైటీ చైర్మన్ జి.గంగారెడ్డి ఇతరులతో కలిసి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారులను అందుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందజేస్తుందని, దీనిని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సురేష్, వైస్ చైర్మన్ కె.నర్సరెడ్డి, గుండ్ల గంగాధర్, రవి, సురయ్య, మత్స్యకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో దీపావళి సంబరాలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో దీపావళి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరై లక్ష్మీదేవికి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులందరూ టపాకాయలు, చిచ్చుబుడులు, లక్ష్మీ పటాకులతో సంతోషంగా కాల్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో సైతం దీపావళి వేడుకలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతిచెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్ర శివారులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో 63వ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన చింత కిషన్(28), హరీష్ గౌడ్ (27) స్కూటీ మీద మండల కేంద్రం నుంచి మెట్‌పల్లి వైపు వెళ్లే రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించుకోవడానికి వెళ్లారు. అదే సమయంలో మెట్‌పల్లి నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న లారీ స్కూటీని ఢీ కొట్టింది. చింత కిషన్, హరీష్‌గౌడ్ స్కూటీపై నుంచి కింద పడడంతో కిషన్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. హరీష్ గౌడ్‌కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి మృతుడు చింత కిషన్ బావ చిలుక హరీష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కిషన్ మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.


ఘటనా స్థలంలో చింతకిషన్, హరీష్‌గౌడ్

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి సహకార వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ శేషుగారి భూమారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతులు సమన్వయం పాటిస్తూ, సీరియల్ ప్రకారం తమ ధాన్యాన్ని విక్రయించడానికి సొసైటీ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిట్టి, ధనుర్ గంగాధర్, రైతులు బాబన్న, గంగారెడ్డి, సంజీవ్, సీఈఓ జగన్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీలా సొసైటీ ఆధ్వర్యంలో..

మండలంలోని నీలా సొసైటీ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు 17 శాతం తేమ కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించాలని ఆయన సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమన్వయంతో తమ ధాన్యం విక్రయించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సలీం బేగ్, సొసైటీ డైరెక్టర్లు ఆకాష్, గోసుల గంగా కిషన్, స్థానిక రైతులు బాబన్న, సుభాష్, ఎమ్మెల్ రాజు, భాస్కర్, కార్యదర్శి రాందాస్, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


నీలాలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న పలువురు

మహిపాల్‌రెడ్డి మృతి తీరని లోటు

- పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ దివ్యాంగుల అధ్యక్షులు, ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన కుంట మహిపాల్‌రెడ్డి మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం అంత్యక్రియలకు నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, ధర్పల్లి మాజీ జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ అంత్యక్రియలకు హాజరై మహిపాల్‌రెడ్డి పాడెను మోశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మహిపాల్‌రెడ్డి మృతికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని, అందరితో కలుపుగోలుగా ఉండే మహిపాల్‌రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాధవత్ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


పాడె మోస్తున్న గోవర్ధన్, జగన్

జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు వాలీబాల్, ఖోఖో అండర్ 14, 17 విభాగాల్లో జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన అండర్-14 వాలీబాల్, అండర్-17 ఖోఖో పోటీల్లో పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ గుండోజీ దేవేందర్ తెలిపారు. బాలుర విభాగంలో వరుణ్, సచిన్, బాల నిలీష్, ఉజ్వల్, ప్రణవ్ రిషి, శివతేజ, బాలికల విభాగంలో శివాని, సహస్ర, ప్రణవి, మహారిక, శ్రీ మల్లిక, సాత్వికలు వాలీబాల్, ఖోఖో పోటీల్లో జోనల్ స్థాయికి ఎంపికైనట్టు పేర్కొన్నారు.

బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వాలీబాల్, ఖోఖో పోటీల్లో జోనల్ స్థాయికి ఎంపికైన పలువురు విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న పలువురు

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-భీంగల్ రూరల్/జక్రాన్‌పల్లి

మండలంలోని జాగిర్యాల గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్టు మండల పశు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్టు మండల పశువైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జూనియర్ పశువైద్యాధికారి శశికళ, గోపాలమిత్ర పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లి : టీకాలు వేస్తున్న దృశ్యం

వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

- మద్యం తాగి 100కు డయల్ చేసినందుకు..

నవతెలంగాణ-ధర్పల్లి

మద్యం సేవించి అనవసరంగా డయల్ 100కు ఫోన్ చేసిన వ్యక్తికి రెండు రోజుల జైలుశిక్ష పడినట్టు ఎస్ఐ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని డీబి తండాకు చెందిన గుగులోత్ గణేష్ మద్యం మత్తులో 100కు ఆకారణంగా ఫోన్ చేసి విసిగించినందుకు అతనిపై కేసు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా వాస్తవాలు పరిశీలించి పోలీసుల విధులకు ఆటంకించి, సమయం వృథా చేసినందుకు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

కేజీబీవీ పాఠశాలలో స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల పరిధిలో గల కేజీబీవీ పాఠశాలలో పని చేయడానికి స్కావెంజర్ పోస్ట్ కోసం ఆసక్తిగల మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ దీపిక ఒక ప్రకటనలో కోరారు. పనికి తగిన వేతనాన్ని ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తామని తెలిపారు. నవంబర్ 2 వరకు పాఠశాల ప్రిన్సిపాల్ దీపికను కలిసి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన స్కావెంజర్‌కు నెలకు గౌరవ వేతనంతో పాటు మౌలిక సౌకర్యాలు ప్రభుత్వం ద్వారా కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉద్యోగ విరమణ వీడ్కోలు


ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ శాఖలో ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందికి బుధవారం వీడ్కోలు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. వీరికి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.ఆర్) శంకర్ నాయక్, ఆర్మ్‌డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, బషీర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్‌స్పెక్టర్ వారికుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండల కేంద్రానికి చెందిన ఎంబీబీఎస్ సీటు సాధించిన అక్క, తమ్ముడు సాయి నిహార్, సాయి శ్వేతశ్రీకి బోధన్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ భవనంలో దళిత సంఘాల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి నాయకులు శాలువా పూలమాలలతో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉత్తమ వైద్యులుగా తయారై నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యస్.ఈశ్వర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగడి పాండు, నీరడి రవి, దేవేందర్, కారం స్వామి, కొంద్ర వెంకటి, సూర్యకాంత్ వాగ్మారే, వివిధ మండలాల నాయకులు శ్యాం, రాహుల్, సాయిలు, ఆలోక్, సాయిచరణ్, పవన్, గౌతం నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్‌కు సన్మానం


వైస్ చైర్మెన్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం(పి) సొసైటీలో సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి ఎన్‌డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ అయిన సందర్భంగా డైరెక్టర్‌లు, తమ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని అన్ని సొసైటీలలోకెల్లా బోర్గం సొసైటీ అభివృద్ధి బాటలో నడుస్తుందంటే కేవలం చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి వల్లనే అన్నారు. రైతులకు కావాల్సిన ఫర్టిలైజర్‌లో ఏలోటు రాకుండా రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూస్తాడని, సొసైటీ లావాదేవిలో కూడా నిక్కచ్చిగా ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూషణ్, సాయినాథ్, నాయకులు, పాల్గొన్నారు.